[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

…ముద్రాక్షరశాలయందు,

[illegible]

1920.

వెల 0-0…

శ్రీ [illegible] నమః

మహామారీ స్తోత్ర పాఠః

ఓం నమః శ్రీ గణేశాయ మాహేశ్వర[illegible]

విష్ణవే శ్రీ మహాదేవరూపిణే సర్వపాప[illegible]

దేవా ఊచుః । మహాదేవి నమస్తేస్తు [illegible]

మృత్యురూపిణి । స్వస్వరూపం వదాస్మాకం [illegible]

సిమంగళే । ఏతత్సర్వంసమాసేన శ్రోతుమిచ్ఛామహే ముఖాత్ । ఏవంపృష్టా సర్వదేవైరువాచ పరయా ముదా ॥

దేవ్యువాచ॥ పురాబ్రహ్మాతు మాంసృష్ట్వాసమాహూయాబ్రవీద్వచః । శృణుమేవచసంపుత్రీ కురుష్వాధచసాదరం । కలౌజనాదురాచారాః రాజానశ్చతథావిధాః । అతోగత్వాభువందేవి మృత్యురూపాభవాజ్ఞయా

పరద్రవ్యాపహర్తారః పరస్త్రీనిరతాస్సదా । పరపీడా
పరానిత్యం రాజానస్స్యుఃకలౌయుగే । దేవస్వాహరణేసక్తా
బ్రహ్మస్వహరణేతథా । తేషాందోషవశాత్త్వంతుజనాః
సంహారనిత్యశః ॥ బ్రహ్మణైవంసమాదిష్టా ఇంద్రాదిసు
రసత్తమాః । భువంసమాగతాతత్ర జనాన్వీక్ష్యాథపాపి
నః। రాజ్ఞోదోషాన్పురస్కృత్యగ్రామే గ్రామే వసామ్య
హం । తత్రాపిపాపినోహత్వా పునర్గ్రామాంతరంవ్రజే ।

ఏవం దేశాన తీత్వాహం సర్వాన్ సంహృత్య వై జనాన్ ।
పునర్గచ్ఛామి సదనం బ్రహ్మణః పరమేష్ఠినః । ఏవం మదా
గతిం జ్ఞాత్వా బుద్ధిమాన్ పుణ్యకృన్నరః । విచార్య శా
స్త్రాణి నిత్యం జాగరూకోఽథ వేదలం । ముదాగమనలక్ష్యాం
తు శృణుధ్వం విబుధా బ్రువే । పతంతి మూషకా యత్ర నృ
త్యంతి విరమంతి చ । తద్గృహం తత్క్షణం త్యక్త్వా సకుటుం
బో (వనం విశేత్) వనే సేత్ । తత్ర శాంతిం ప్రకుర్వీత

మహాదేవ్యాభుయోదితాం (మహామార్యాస్సమీరితాం)
జపిత్వాచమహామంత్రం పఠిత్వాస్తోత్రముత్తమం ॥మను॥
ఓం నమోభగవతి మహామారికె మృత్యురూపిణి సకు
టుంబం మాంరక్షస్వ (స్వాహా)॥ పంచవింశాక్షరం మం
త్రం జపేత్తం భక్తిపూర్వకం । వసేజలాశయంగత్వా
ఊర్ధ్వబాహురధోముఖః । వీరాసనే చోపవిశ్యజపేన్మం
త్రం సహస్రశః । సంస్థాప్యప్రతిమాం (హైమీం) తత్ర

ధూపదీపోపహారకైః । సంపూజ్యవిధి వత్పశ్చాద్బహు
మాత్రప్రత్యహంనరః । హరిద్రాచూర్ణమిశ్రేణ చిత్రాన్నే
నాజ్యసంయుతైః । సమిద్భిః ఖాదిరైర్భక్త్యా బాహ్విహ్నా
శ్చసమన్వితః । పత్నీపుత్రా ప్రభృత్యైశ్చ బాహుయాదను
వాసరం । హూయామాం తేచ (మాలామంత్రం) పఠేన్ని
త్యం స్తోత్రమే తజ్జితేంద్రియః ॥ నమోదేవి మహాదేవి
సర్వలోక వశంకరి । సర్వదా సర్వతో మహ్యాం కృపాం

కుసుకృపాకరి । మేరౌ కైలాసశిఖరే హిమాద్రౌ గంధ
మాదనే । (నిత్యం ప్రియం కృతావాసే) సదనప్రియాకృ
తే దేవి (మద్య) మేదోమాంసబలిప్రియే । మహా[illegible]స్య
సమాయుక్తే సర్వప్రాణివిహింసకే సర్వాభిచారకే దేవి
సర్వాం రక్షస్వసర్వదా । యత్రకుత్రస్థలే వాపి యస్మిన్
కస్మిన్ యదాక (త) దా । రక్షమాం (దేవి) స్త్రీపుత్ర
పశుభృత్యజనైర్యుతం । రక్షమాం దేవి సపుత్రపశుభృ

త్యకం । మాంగళ్యం మంగళం దేహి (దేవి) మహామం
గళదాయిని । లోకానామాశ్రయే సర్వమంగళే మంగ
ళప్రియే ॥ ఇతి స్తుత్వా మహాదేవిం భక్తిభావేనసంయుత
భుంజీతస్వజనైర్యుక్తో దేవింత్వాం(మాం) మనసాస్మరన్।
యదాతుస్వగృహేచైవధ్యాంతు రాత్రౌభవిష్యతి । కాక
శాంతింతతః కృత్వాగృహంగంతుముపక్రమేత్ । సువా
సినీం బ్రాహ్మణాంశ్చ వస్త్రాలంకరణాదిభిః । సంపూజ్య

భోజయేద్భక్త్యా ఆశిషః పరిగృహ్యాచ । సుముహూర్తే
సునక్షత్రే అలంకృత్యతతో గృహం । బ్రాహ్మణైర్బంధు
భిస్సార్థంసంవి (శేత్ గృహమాత్మనః) శంతిమహాత్మన
స్వస్తివాచంశాంతిసూక్తం ద్విజవర్యైశ్చకారయేత్ ।
తేభ్యోవైదక్షిణాందద్యా ద్విత్తశాఠ్యవివర్జితః । (స్వస్తి
వాచోద్విజేభ్యశ్చశాంతి సూక్తోక్తమార్గతః । దక్షిణాం
చహిరణ్యాది దద్యాదాజ్యవివర్జితాం॥) బ్రాహ్మణాః

భోజయేత్పశ్చాద్దేవీంత్వాం (మాం) పాద్యేనస్పృష్టే
గచ్ఛగచ్ఛ మహాదేవి స్వస్థానం మంగళంకురు । ఏవం
కృతవిధానేన మారికాశాంతిరుత్తమా । జాయతేనాత్ర
సందేహః సత్యంసత్యం మయోదితం (సమీరితం) ।
ఇత్యేతత్కథితం దేవ్యాదేవేభ్యస్స్వాత్మసంభవం ॥ మా
హాత్మ్యం పఠతే యస్తు సపిమంగళ మహాప్నుయాత్ ।
లిఖితం పుస్తకంయస్యగృహేతిష్ఠతిసర్వదా । తస్యమారీ

భయంనాస్తి సత్యం సత్యం మయోదితం । పుస్తకం
పూజ్యయేద్యస్తు శ్రద్ధయా వరయాముదా సోపిమంగళ
మాప్నోతి ఇహాముత్రపరాంగతిం । సర్వంత్యక్త్వా సాధ
యేచ్ఛయత్నే నావిధైరపి । శ్రోతవ్యంపరయాభక్త్యా
సర్వకామార్థసిద్ధయే ॥ ఇతి (శ్రీ వాయుపురాణే)
శ్రీభగవతీపురాణే మహా మాతృకా స్తోత్రము
సంపూర్ణము.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీమంతంబగు మనభారతవర్షం బిపుడెంత జాడ్యా
దారిద్ర్యాది కారణములచే దురవస్థం జెందియున్ననుపూ
ర్వమింతంతయని వర్ణించుటకుందరముకాని సుఖములతో
దులతూగుచుండెను. కాని మహాభారతయుద్ధానంతరము
కొన్ని దురవస్థలుసంభవించి యుండెనని పురాణేతిహాస
ములవలన స్పష్టమగుచున్నది. ఆధునిక మా[illegible]

మహాయుద్ధము మనకును దెచ్చిపెట్టిన యిక్కట్టులు మనచే నిపుడనుభవింపఁబడుచున్నవి. ఆకాలమందును మనపూర్వులుగూడ నిట్టివనుభవించిరి. ఆకాలపుమహర్షులు పురాణములలో నిట్టి సందర్భములను వర్ణించి మనకు నీతిబోధ చేసియున్నారు. ఈ మారీ వృత్తాంతమట్టిదియే.

మొదటి ధ్యానశ్లోకము సనాతన సదాచారానుష్ఠానమగు పంచాయతనాత్మక పరమేశ్వరధ్యాన మంగ:

ము "ఆద్యపూజ్యో గణాధిపః" అను శ్రుతి ననుస
రించి గజానను మొట్టమొదటం దలంచి యంతటం దక్కిన
చతురానన స్మరణచేసి యీశ్వరాత్మకమని ధ్యానింప
బడినది.

దేవతలొకప్పుడు జగదంబ నిట్లడిగిరట. "దేవి! నీకు
నమస్కారములు, నీవెట్లు మృత్యురూపిణివగుదువో,
నిన్నెవ్వరు సృజించిరో నీనోటనే యీ విషయమును విన

కోరుచున్నా"మనిరి.

దానికిదేవి యిట్లు ప్రత్యుత్తరమిచ్చెను. "పూర్వ
ము విరించినన్ను సృజించి దాపునకుఁబిలచి యిట్లు చెప్పి
చేయుమన్నాఁడు. కలిలో జనులు రాజులును విశేషించి
దురాచారులుగ నుందురు. కావున నీవచ్చటికిఁబోయి
మృత్యురూపిణివికమ్మా; రాజులు పరద్రవ్యాపహర్తలు
ను బరపీడానిరతులునై దేవాలయ ద్రవ్యమును బాగ్రి

గాధనమును నపహరించువారై యుందురు. ఆదోషము
నకుఁ బ్రతిఫలముగా నీవుపోయి జనులను సంహరింపు
ము" ఇట్లు బ్రహ్మచెప్పినమీఁదట నేను భూమికివచ్చి
గ్రామగ్రామమును జుట్టబెట్టుచు జనక్షయమును జేయు
దును; తుదకుఁ దిరిగి బ్రహ్మలోకమును జేరుదును. పుణ్యా
త్ములీసంగతి నెఱింగి శాస్త్రములనునమ్మి తత్త్వవిచార
మును జేయుచుండవలయు. నారాకకు గురుతు మూష


కములు, ఎలుకలు క్రిందఁబడిచచ్చుటయేని; వెంటనే, ఆఇంటినివదలి, వనమును బ్రవేశించి, ఈక్రిందఁ జెప్పునట్లు శాంతినిఁజేయవలయును; ఈమంత్రమునుజపించి, ఈస్తోత్రమును బఠింపవలయును వనములో నొకతటాకములో వీరాసనమువేసికొని గూర్చుండి చేతులుపైకెత్తి యధోముఖుఁడై యీమంత్రమును గొన్నివేలుజపియింప వలయును. దేవిప్రతిమను షోడశోపచారములతో యథాశక్తిపూజించి, చండ్రిసమిధలను నేతిలోముంచి వ్రే

వివాహాగ్నిలోను హోమమును ప్రతిదినమును చేయుచుం
డవలయును. వివాహముచేసిన పిదప సీమాలాపం
త్రిమును బరియింపవలయును. ఇల్లు పంచినమీఁద
స్వజనులతో భుజింపవలయు; అప్పుడు దేవీస్మరణచేయు
చుండవలయు. ఎప్పుడు (స్వగృహములపై) నివాసభూ
ములలో (నో) కాకులకూఁతలధికమగునో అక్కడ నప్పు
డు కాకశాంతినిఁజేసి యిల్లుచేరఁ బ్రియత్నింపవలయు.
సువాసినికిని బ్రాహ్మణులకును భోజనమారగింపఁజేసి


వస్త్రాదులతో వారినిఁ దృప్తిపరచి, వారియాశీర్వచన ములఁ బొందవలయును. మంచి నక్షత్రాది పంచాంగ శుద్ధిగల ముహూర్తమున స్వగృహమునకు సున్నములు కొట్టి, ఎఱ్ఱమంటితో నలికి ముగ్గులుపెట్టి తోరణాదులతో నలంకరించి బ్రాహ్మణశ్రేష్ఠులశాంతి సూక్తములనువిను చు గృహముచేరవలయు. అంతట పుణ్యాహవాచకము చేసి, విప్రులకు దక్షిణలను బీనాసితనమును వదిలిపెట్టి యథాశక్తియీవలయు. అంతట బ్రాహ్మణసంతర్పణచేసి

[illegible] ఉద్యానవన మొప్పవలయును. ఇట్లు చేవిచో
చెప్పుటకు గనుక శక్తిలేనివారు కేవలముగాఁ బఠించినంత
మాత్రమునఁగూడ మంగళముఁ బొందుదురు. లిఖించినను
[illegible] నుంచుకొన్నను గ్రంథఫలము
కలుగును. [illegible] గ్రంథఫలము దొరకును.

ఓం శాంతిః.



వయుక్తములగు గ్రంథములు.



షాహచంద్రిక. 0—1—0
గాతన ధర్మబోధిని. 0—2—0
సంగ్రహము. 0—3—0

ఇతర గ్రంథములు.

గా రావళి (వేదాంతము) 0—1—6
రిశా స్తోత్రము. 0—0—9

గారు:—

ప్రోలు శేషస్వామి దేవమ్మ,
అగ్రహారము, గుంటూరు

్రియుచున్నారు.)

స్త్రీలుపయుక్తములగు గ్రంధములు

బాల్య వివాహచంద్రిక.	0—1—0
స్త్రీ సనాతన ధర్మబోధిని.	0—2—0
సత్ధర్మ సంగ్రహము	0—3—0

— ఇతర గ్రంధములు. —

అద్వైత తారావళి (వేదాంతము)	0—1—6
కుమారికా స్తోత్రము.	0—0—9

కావలయువారు:—

రాయప్రోలు శివకామిదేవమ్మ,

అగ్రహారము, గుంటూరు

(అని వ్రాయవలెను.)

10805